



TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 202

ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సోమవారం | 29 డిసెంబర్ | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

''ప్రజా సేవ అంటే నాకు ఆరో ప్రాణం. సమాజం బాగుండాలన్నదే నా ఆశయం. వీటికోసం నేను ఎక్కడికైనా వెళ్తా.. ఎవరికి ఏ సాయమైనా లేదనకుండా చేస్తా... నాతో కాకుంటే పెద్దల దగ్గరకు తీసుకెళ్లి మరీ ఆ సమస్యను పరిష్కరిస్తా. మొత్తానికి నా దగ్గరికి వచ్చిన వాళ్ల ఆశలు ఆవిరి కాకుండా, వాళ్లు నిరుత్సాహ పడకుండా నా వంతు సేవ నేను చేస్తా....'' అంటున్నారు సాయిబాబా నగర్ డివిజన్ నుంచి వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోన్న వారాల వినోద్. ఇకపై చేస్తానని చెప్పడం మాత్రమే కాదు.. ఇప్పటికే తాను చేసిన సామాజిక కార్యక్రమాలు, అవసరార్థులకు చేసిన సహాయం వంటివాటిని రుజువులుగా చెబుతున్నారు. ఆయన చెప్పడమే కాదు.. ఆ డివిజన్ ప్రజలు కూడా





# ప్రజాసేవే నాకు ఆరో ప్రాణం

# సమాజ హితమే నా ఆశయం







కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం నా నైజం

అవసరమైన వారికి ఆర్థిక, వస్తు రూపంలో సాయం

పిలిస్తే పలికేలా ఉంటూ ఎల్లవేళలా ప్రజలకు సహకారం

మలిదశ ఉద్యమకారుడిగా చరిత్రలో నా స్థానం పదిలం

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో
సాయిబాబా నగర్ డివిజన్ నాదే విజయం

తన గెలుపుపై వారాల వినోద్ అంతరంగం

అభ్యర్థుల్లో అత్యధిక ఓట్లు సాధించిన వారిలో రెండో అభ్యర్థిగా నిలిచారు. ఇది పాలిటిక్స్‌లో వారాల వినోద్కు తొలి అనుభవం.

వారాల వినోద్ అంటే పిలిచే పలికే నాయకుడంటూ కితాబు ఇస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమైన వారాల వినోద్కు ఈ సారి మహా నగర పాలక సంస్థ నుంచి బృహన్ హైదరాబాద్ నగర పాలక సంస్థగా రూపాంతరం చెందిన పాలక మండలిలో ప్రవేశం గ్యారెంటీ అనే వాదనలు కుత్బుల్లాపూర్ డివిజన్ లో వినిపిస్తున్నాయి.







చదువు పూర్తి కాగానే వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన వారాల వినోద్.. విచిత్ర పరిస్థితుల్లో రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. అప్పటి కొందరు నాయకులు రాజకీయంగా ఇబ్బందులు పెట్టడం, ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి చేయించడం వంటి పరిణామాలతో రాటుదేలిన వినోద్.. వాళ్లను కూడా తాను రాజకీయంతోనే ఎదుర్కొంటానన్న ధీమాతో తొలుత ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయరంగంలోకి అడుగుపెట్టారు. సూరారం డివిజన్ కార్పొరేటర్ గా పీఆర్పీ నుంచి పోటీ చేశారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన తొలి నాళ్లలోనే గ్రేటర్ హైదరాబాద్ లో పోటీ చేసిన అందరు అందరు పీఆర్పీ

ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంతో పాటు.. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఆ ఉద్యమానికి ఆకర్షితుడై 2008లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత చురుగ్గా పాల్గొన్న నాయకుడిలో వారాల వినోద్ ముందు వరుసలో నిలుస్తారు. నియోజకవర్గ ఇంచార్జ్ శంభీపూర్ రాజు మార్గదర్శకత్వంలో మొదటినుంచీ ఇప్పటివరకూ సాగిపోతున్నారు. అప్పటి గ్రేటర్ హైదరాబాద్ టీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి తిగుళ్ల పద్మారావు గౌడ్ నేతృత్వంలో,



ఎమ్మెల్సీ, నియోజక వర్గ ఇంచార్జ్ శంభీపూర్ రాజు అండదండలతో కేసీఆర్ పిలుపుతో తెలంగాణ కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. వంటావార్పూ, రైల్ రోకోలు, బంద్లు ఇలా.. పార్టీ ఏ పిలుపు ఇస్తే.. ఆ రకంగా పోరాటాల్లో పాల్గొన్నారు. ఆ క్రమంలో రైల్వే కేసులు, లాఠీ చార్జీలు, పదుల సంఖ్యలో సాధారణ కేసులకు ఎదురొడ్డి నిలిచారు వారాల వినోద్. తెలంగాణ వచ్చే దాకా నిర్విరామంగా పోరాటాలు, ఆందోళనలు, నిరసనల్లో పాల్గొన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్ష సమయంలో ఉద్యమం ఉధృతరూపం దాల్చినప్పుడు ప్రజలను సమీకరించడంలో వారాల వినోద్ తనకు తానే సాటి అని చాలా సందర్భాల్లో నిరూపించుకున్నారు. ఇక, 2014లో తెలంగాణ ప్రకటన వచ్చిన తర్వాత కేసీఆర్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన సమయంలో జెట్ ఫ్లైట్తో పూలు చల్లించడం అనేది మర్చిపోలేనిదని వారాల వినోద్ ఇప్పటికీ చెబుతారు.



ఇక, డివిజన్ పరిధిలో అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు చూస్తే.. తమ డివిజన్ లో ఉన్న ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెబుతున్నారు వినోద్. ఎవరికి ఏ అవసరం వచ్చినా తన దగ్గరికి వస్తారని, వందల సంఖ్యలో అవసరార్థులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో కృషి చేసినట్లు చెబుతున్నారు. అంతేకాదు.. అదే స్థాయిలో అత్యవసర వైద్య సహాయం అవసరం ఉన్న వాళ్లకు.. వైద్య చికిత్సకు డబ్బు ఖర్చు కాకుండా... లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)లు కూడా ఇప్పించానంటున్నారు. ఇక, స్థానికంగా ఎవరైనా నిరుపేదలు చనిపోతే వాళ్ల చావు ఖర్చులకోసం కొంత మొత్తం అందిస్తారట. అలాగే, తన డివిజన్ పరిధిలో పేదల ఇళ్లల్లో పెళ్లిళ్లు జరిగితే తనకు తోచినంత మేరకు సహాయం చేస్తారని, స్థానికులు చెబుతున్నారు. అవి డబ్బుల రూపంలో గానీ, వస్తువుల రూపంలో గానీ, సేవల రూపంలోగానీ చేస్తారని గుర్తు చేసుకుంటున్నారు. అలాగే, ఐడీపీఎల్ తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో తెలంగాణ కోసం అమరులైన వాళ్ల ఇంటికి వెళ్లి అప్పటి మంత్రి ఈటల రాజేందర్ సమక్షంలో యాభై వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.



ఇక, అభివృద్ధి విషయానికి వస్తే.. సూరారం కాలనీలో తెలుగుతల్లి నగర్, మైత్రినగర్, ఏకలవ్య నగర్ లో రోడ్లు వేయించారు. జేపీ నగర్ లో నిరుపయోగంగా, అసలు పనికి రాకుండా ఉన్న స్థలాన్ని చదును చేయించి ప్రజలకు ఉపయోగ పడేలా గ్రౌండ్ గా మార్చేశారు. అలా.. ఆ స్థలాన్ని పరుల పాలు కాకుండా.. ప్రజావసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఇప్పటికీ అక్కడి బస్తీ వాసులు ఆ విషయాన్ని గుర్తు చేస్తూ.. తన వల్లే ఆ విలువైన స్థలం ప్రజలకు ఉపయోగ పడుతుందని చెప్పుకుంటూంటే గర్వంగా ఉంటుందంటారు వారాల వినోద్. అంతేకాదు.. సూరారం స్మశాన వాటిక కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నాలు చేస్తే.. ఒంటరిగా పోరాటం చేసి ఆ స్థలం పరుల పాలు కాకుండా కాపాడారు. అదే విధంగా 2017లో సాయిబాబా నగర్ లో ఉన్న ఈద్గాను కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తే ముస్లింలు తన దగ్గరికి వచ్చి చెపపడంతో.. రంజాన్ రోజు ఎమ్మెల్యేను నేరుగా అక్కడికి తీసుకొచ్చి సామూహిక ప్రార్థనలు చేయించారు వారాల వినోద్. అలా.. ఆ స్థలాన్ని కాపాడి ముస్లిం సోదరులకు ఇప్పించారు. 2008-09 సమయంలోనే రామ్ లీలా మైదాన్ పక్కన ఉన్న అయ్యప్పగ్రౌండ్ ను



అప్పటి కొందరు నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే.. సాహసోపేతంగా ఆ కబ్జాను అడ్డుకొని మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి కబ్జాదారులను అక్కడినుంచి ఖాళీ చేయించారు వినోద్. అది ఇప్పుడు మంచి గ్రౌండ్ లాగా మారింది. అక్కడే ఇప్పుడు పోలీసు అవుట్ పోస్టు కూడా ఏర్పాటు చేశారు. అయ్యప్ప గుడి కూడా నిర్మించారు. ఇక, గ్రౌండ్ లో ఉదయం, సాయంత్రం వాకింగ్ కోసం ప్రజలు, వృద్దులు ఆ గ్రౌండ్ ను వినియోగించుకుంటున్నారు.





అదే విధంగా సూరారం కాలనీలో ఆంజనేయ స్వామి దేవాలయం, వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీరాముని ఆలయం, ఏకలవ్య నగర్ లోని పోచమ్మ దేవాలయానికి స్థానికుల సహకారంతో ఆర్థికంగా కూడా సాయం చేశారు. సూరారం కట్టమైసమ్మ ఆలయం కోశాధికారిగా ఆధ్యాత్మిక సంబంధమైన చాలా పనులు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో మహదేవుని గుట్టపై అందరి సహాయ సహకారాలతో శివాలయం కూడా నిర్మించామని వినోద్ గుర్తు చేసుకున్నారు.




కేవలం తాను నివసించే డివిజన్లో ఉన్నవాళ్లకోసమే కాకుండా.. సామాజికంగా కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు వారాల వినోద్. ప్రతియేటా చలికాలంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తూ ఉంటారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయా పాఠశాలల్లో చదివే పిల్లలకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, కొందరికి డ్రెస్ లు కూడా పంపిణీ చేశారు. ఇక, సూరారంలోని ఆటోస్టాండ్ లో 200మందికి పైగా డ్రైవర్లకు ప్రతియేడాదీ సొంత ఖర్చుతో యూనిఫాంలు అందిస్తున్నారు. శామీర్ పేట్



లోని స్పోర్ట్స్ అకాడమీ లో ఆటల పోటీలు నిర్వహించి క్రీడాకారులకు కిట్లు, టీ షర్టులు, పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే, కరాటే పోటీలు కూడా నిర్వహించి బహుమతులు ఇచ్చారు. అంతేకాదు.. 2020లో కరోనా సమయంలో ఎందరో నిరుపేదలను ఆదుకున్నారు. కొన్ని వందల మందికి పది కిలోల బియ్యం చొప్పున, ఉప్పులు, పప్పులు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, శానిటైజర్లు, మాస్కు అందజేశారు. అంతేకాదు.. కరోనా బారిన పడిన వాళ్లకు ఇంజక్షన్లు, మందులు కూడా సొంత ఖర్చులతో అందించారు.







కార్మిక నాయకుడిగా కూడా వారాల వినోద్కు అనేక అనుభవాలున్నాయి. వాటిలో కొన్నింటి గురించి చెప్పుకుందాం. టోపజ్ కంపెనీలో క్యాంటీన్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి సహకారంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులకోసం పలు చెప్పుకోదగ్గ పనులు చేశారు. టోపజ్ కంపెనీలోని క్యాంటీన్కు సంబంధించిన వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయం లేకపోతే, యాజమాన్యంతో చర్చలు జరిపి, డిమాండ్ చేసి మరీ.. 18 మంది కార్మికులకు పీఎఫ్ డబ్బులు ఇప్పించారు. అలాగే, ప్రమాదాలు జరిగిన సమయంలో కార్మికులను స్వయంగా ఈఎస్ఐ హాస్పిటల్కు తీసుకెళ్లి వైద్యం చేయించిన సందర్భాలున్నాయి. అదే విధంగా 2012-13 లో జీడిమెట్ల డిపోలో యూనియన్ ప్రెసిడెంట్గా వారాల



వినోద్ పోటీ చేశారు. అప్పటి యాజమాన్యం డ్రైవర్లు, కండక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే.. కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొని అన్నిరకాలుగా సాయం అందించారు. జీడిమెట్ల డిపోలో కొందరు డ్రైవర్లు, కండక్టర్లను విధుల నుంచి తొలగిస్తే.. డిపోమేనేజర్ తో మాట్లాడి అందరినీ తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఒప్పించారు వినోద్.



సూరారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూడలేక, జ్యోతి మిల్క్ యాజమాన్యంతో మాట్లాడి బాత్రూంలు నిర్మించేలా వారాల వినోద్ కృషి చేశారు. ప్రస్తుతం ఆ పాఠశాల మైదానం కోసం కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని వినోద్ ఆశాభావం వ్యక్తం చేశారు. సూరారం గ్రామంలో తాగునీటి కనెక్షన్లు లేని సమయంలో ఎమ్మెల్యేను స్వయంగా కాలనీకి తీసుకొచ్చి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వినోద్ ఆకాంక్ష మేరకు... అక్కడ ప్రతి ఇంటికీ నీళ్లుఇస్తేనే 2018లో ఓట్లు అడుగుతానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.



మరోవైపు.. సూరారంలో 60 గజాల స్థలాల్లో నిరుపేదలు కట్టుకున్న ఇళ్లలోంచి వాళ్లను వెళ్లగొట్టేందుకు పలుమార్లు పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తే.. ఆ సమస్య కోసం పెద్ద పోరాటమే చేశారు వినోద్. . ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ సహకారంతో పేదల పక్షాన న్యాయ పోరాటం చేశారు. ఫలితంగా కొందరికి ఇళ్ల పట్టాలు వచ్చాయి. ఇప్పుడు ఆ కాలనీలో ఉన్న వాళ్లందరూ భరోసాతో బతుకుతుండటం వెనుక వినోద్ కృషి మరువలేనిదని స్థానికులు కూడా చెబుతున్నారు.



తన రాజకీయ జీవితంలో తెలంగాణ రాష్ట్రం సాధించమే అతిపెద్ద విజయం, అతిపెద్ద సంతోషం అంటారు వినోద్. మలిదశ ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా పోరాటాల్లో పాల్గొన్నానని, తనవారసులు, మనవలు కూడా మా తాత తెలంగాణ మలిదశ ఉద్యమ వీరుడు అని చెప్పుకునేలా తన వంతుపాత్ర పోషించానంటున్నారు.





సూరారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో, సిక్కు కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో వారాల వినోద్ పాత్రే కీలకం. వాటిలో సూరారంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇటీవలే ప్రారంభోత్సవం జరిగింది. సిక్కు కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ దశలో ఉంది. త్వరలోనే దీన్ని కూడా ప్రారంభోత్సవం చేయిస్తామని, ఎమ్మెల్యే వివేకానంద్ సహకారంతో వీటిని నిర్మింపజేశామని వినోద్ చెప్పారు.
























తెలంగాన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు కాకుండా.. ప్రతియేటా సూరారం కట్టమైసమ్మ దగ్గర బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ పోటీలు నిర్వహించి ఉత్తమంగా ఎన్నికైన వాటికి బహుమతులు కూడా ఇస్తున్నారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే వివేకానంద సహకారంతో సూరారంలోని ఆక్సిజన్ పార్కులో హరితహారంలో భాగంగా లక్ష మొక్కలు నాటించామని వినోద్ చెప్పారు. ఆ పార్కు చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉంటుందంటున్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే తప్పకుండా గెలుస్తానని వారాల వినోద్ చెబుతున్నారు. జనం అంతా తన వైపే ఉన్నా రని, అందరితోనూ పరిచయాలు ఉన్నాయని, భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమాగా చెబుతున్నారు. కార్పొరేటర్గా గెలిపిస్తే.. మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తానని, డివిజన్ అభివృద్ధికి పాటు పడతానని వారాల వినోద్ హామీ ఇస్తున్నారు.





రాజ్ కుమార్ ముదిరాజ్ ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి నిత్యం కార్యక్రమాలు ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు వారాల వినోద్కే ఓటేస్తామంటోన్న డివిజన్ ప్రజలు డివిజన్ లో ఏం కావాలన్నా వినోద్ అన్న ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి చేస్తారని, నిత్యం కార్యక్రమాలు చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. వినోద్ అన్న చేస్తున్న మంచి పనులకు ఆకర్షితుడినై ఆయన వెంటనే ఉంటున్నానని రాజ్ కుమార్ ముదిరాజ్ చెప్పారు. ఎవరు అన్నా అని వచ్చినా కాదనకుండా సాయం చేస్తాడని, టోర్నమెంట్స్ నిర్వహిస్తారని, టెంపుల్ డెవలప్మెంట్కు పనిచేస్తారని, అలాగే, పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు కట్టించారని,, కమ్యూనిటీ హాల్స్ నిర్మింప జేశారని, ఎప్పుడూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాడని, ప్రజల్లో చైతన్యం తెస్తూ.. తెలియని విషయాలు చెప్తాడని, వినోద్ అన్న వెంట ఉండటాన్ని తాను గర్వంగా ఫీలవుతున్నానని రాజ్ కుమార్ ముదిరాజ్ అంటున్నారు.

**అనిల్ కుమార్ కుంట....**

**సందేశ్ మీడియా...**

93933 44405